


# రక్షకుడు - Saviour

<u>*దేవుని పరిశుద్ధ నామమునకు మహిమ కలుగును గాక!*</u>

1. **వాగ్ధానం చేయబడిన రక్షకుడు**

   **యెషయా 19:20** అది ఐగుప్తు దేశములో సైన్యములకధిపతియగు యెహోవాకు సూచనగాను సాక్ష్యార్థముగాను ఉండును. బాధకులను గూర్చి వారు యెహోవాకు మొఱ్ఱపెట్టగా ఆయన వారి నిమిత్తము శూరుడైన యొక రక్షకుని పంపును అతడు వారిని విమోచించును.

   **మలాకీ 3:1** ఇదిగో నాకు ముందుగా మార్గము సిద్ధపరచుటకై నేను నా దూతను పంపుచున్నాను; మీరు వెదకుచున్న ప్రభువు, అనగా మీరు కోరు నిబంధన దూత, తన ఆలయమునకు హఠాత్తుగా వచ్చును; ఇదిగో ఆయన వచ్చుచున్నాడని సైన్యములకు అధిపతియగు యెహోవా సెలవిచ్చు చున్నాడు.

   **ద్వితీ 18:16** ఈ గొప్ప అగ్ని నాకు ఇకను కనబడకుండును గాక అని చెప్పితివి ఆ సమయమున నీ దేవుడైన యెహోవాను నీవు అడిగిన వాటన్నిటి చొప్పున నీ దేవుడైన యెహోవా నీ మధ్యను నావంటి ప్రవక్తను నీ సహోదరులలో నీకొరకు పుట్టించును, ఆయన మాట నీవు వినవలెను.

2. **జన్మించిన రక్షకుడు**

   **లూకా 2:11** దావీదు పట్టణమందు నేడు రక్షకుడు మీ కొరకు పుట్టి యున్నాడు, ఈయన ప్రభువైన క్రీస్తు

   **మత్తయి 2:1,2** రాజైన హేరోదు దినములయందు యూదయ దేశపు బేత్లెహేములో యేసు పుట్టిన పిమ్మట ఇదిగో తూర్పు దేశపు జ్ఞానులు యెరూషలేమునకు వచ్చి యూదుల రాజుగా పుట్టినవాడెక్కడ నున్నాడు? తూర్పుదిక్కున మేము ఆయన నక్షత్రము చూచి, ఆయనను పూజింప వచ్చితిమని చెప్పిరి.

3. **పంపబడిన రక్షకుడు**

   **యోహాను 1:12** తన్ను ఎందరంగీకరించిరో వారికందరికి, అనగా తన నామమునందు విశ్వాసముంచిన వారికి, దేవుని పిల్లలగుటకు ఆయన అధికారము అనుగ్రహించెను.

   **అపో.కా 2:41** కాబట్టి అతని వాక్యము అంగీకరించినవారు బాప్తిస్మము పొందిరి, ఆ దినమందు ఇంచుమించు మూడువేల మంది చేర్చబడిరి.




4. **తిరస్కరించబడిన రక్షకుడు**

**యోహాను 1:11** **ఆయన తన స్వకీయుల యొద్దకు వచ్చెను; ఆయన స్వకీయులు ఆయనను అంగీకరింపలేదు.**

**యోహాను 12:48** **నన్ను నిరాకరించి నా మాటలను అంగీకరింపని వానికి తీర్పు తీర్చువాడొకడు కలడు; నేను చెప్పిన మాటయే అంత్యదినమందు వానికి తీర్పు తీర్చును.**

**లూకా 4:28,29** **సమాజమందిరములో ఉన్నవారందరు ఆ మాటలు విని ఆగ్రహముతో నిండుకొని, లేచి ఆయనను పట్టణములో నుండి వెళ్లగొట్టి, ఆయనను తలక్రిందుగా పడద్రోయవలెనని తమ పట్టణము కట్టబడిన కొండపేటు వరకు ఆయనను తీసికొనిపోయిరి.**

**నీ కొరకై పుట్టి , నీ, నా పాపములను తనపై వేసికొని , నీ కోసం ఘోర శ్రమ మరణమును అనుభవించిన నీ రక్షకుని అంగీకరిస్తున్నావా ? తృణీకరిస్తున్నావా ? ఆయనను అంగీకరించటానికి నేడే అనుకూల దినం. అనుకూల సమయం . ఆయన త్యాగాన్ని , ఆయన ఎందుకోసం తన ప్రాణాన్ని మన కోసం పెట్టాడో అర్థం చేసుకొని బోధ వినే రోజులే లెంట్ . ఇలాంటి బోధ మిగత రోజుల్లో సమృద్ధిగా నీకు దొరకకపోవచ్చు. కనుక నిర్లక్ష్యం చేయకు ఆలస్యం చేయకు నా ప్రియ సహోదరా ! ప్రియ సహోదరి !**